క్లుప్తంగా

దామోదర్‌రెడ్డికి ఆహ్వానం



దామోదర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న చైర్మన్ రాజేందర్‌రెడ్డి

అర్వపల్లి : అర్వపల్లిలో జరుగుతున్న శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 24న జరిగే స్వామి వారి కల్యాణోత్సవానికి హాజరుకావాలని కోరుతూ దేవస్థాన ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు మంగళవారం మాజీ మంత్రి దామోదర్‌రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మోరపాక సత్యం, శిగ నసీర్‌గౌడ్, ధర్మకర్తలు సోమయ్య, రత్నం లక్ష్మాజీ, కనుకు రేణుక, దిర్శనపు కృష్ణమూర్తి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సుధీర్‌రెడ్డికి సన్మానం

తిరుమలగిరి : రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సంకెపల్లి సుధీర్‌రెడ్డిని మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన నాయకులు, వ్యాపారవేత్తలు కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాపాక సోమేష్, శ్రీనివాస్, యాకన్న, విజయ్‌చందర్, వెంకటేశ్వర్లు, నర్సన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అనిల్‌కుమార్ యాదవ్‌ను కలిసిన డీసీసీ అధ్యక్షుడు



అనిల్‌కుమార్ యాదవ్‌ను సన్మానిస్తున్న చెవిటి వెంకన్న యాదవ్

మద్దిరాల : నూతనంగా రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన అనిల్‌కుమార్ యాదవ్‌ను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ మంగళవారం హైదరాబాద్ అసెంబ్లీ ఆవరణలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గజమాలతో సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న, రేట్నేని శ్రీనివాస్, మాన్‌సింగ్, హమీద్, చలం, రమేష్, యాకయ్య, తదితరులు ఉన్నారు.

ధ్వజ స్తంభానికి పూజలు



తిరుమలగిరిలో పూజలు చేస్తున్న భక్తులు

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో నూతన ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ధ్వజ స్తంభానికి అర్చకులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వార పూజలు, మండల అర్చనలు, ప్రతిష్ఠాంగ హోమాలు, పూర్ణాహుతి జరిపారు. ధ్వజ స్తంభానికి నవ కలవ స్వప్నం, నివేదన హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గొట్టిపర్తి వెంకటేశ్వరరావు, అర్చకులు ముప్పిరాల రఘువర్ధన్, కార్యక్రమ దాత ఇమ్మడి సోమనర్సయ్య, గజ్జి ఉపేందర్, తునికిపాటి రాంబాబు, సామ ఆంజనేయులు, సంకెపల్లి నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

ఏసీపీ అమరగాని కృష్ణయ్యకు సన్మానం



ఏసీపీ కృష్ణయ్యను సన్మానిస్తున్న బీసీ విద్యార్థి సంఘం నాయకులు

మునగాల : మండలంలోని కలకోవ గ్రామానికి చెందిన పోలీసు ఉన్నతాధికారి అమరగాని కృష్ణయ్య హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ ఏసీపీగా పదోన్నతి పొందడంతో మంగళవారం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఎల్బీనగర్‌లోని ఆయన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆకుపాముల గ్రామానికి చెందిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్‌గౌడ్ మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన కృష్ణయ్య పోలీసు శాఖలో అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు ఏసీపీగా బాధ్యతలు చేపట్టడం మండలానికే గర్వకారణమన్నారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు భాష్యం వంశీయాదవ్, బడేటి వంశీ యాదవ్, హృతిక్, జిల్లా నాయకులు దొంతగాని నాగేశ్వరరావు, పోలంపల్లి మణికంఠ, శ్రీరామ్ హేమంత్, నిమ్మల నాగరాజు పాల్గొన్నారు.

బస్సులు రాక విద్యార్థుల గోస

- పసునూర్ మోడల్ స్కూల్ రూట్‌లోని బస్సులను మేడారం జాతరకు కేటాయించిన ఆర్టీసీ అధికారులు
- ప్రైవేట్ వాహనాల్లో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న విద్యార్థులు
- ఆర్థికభారంతోపాటు పాఠశాలలకు సమయానికి చేరుకోలేక ఇబ్బందులు

నాగారం : ఆర్టీసీ అధికారులు ఉన్న రెండు బస్సులను మేడారం జాతరకు కేటాయించడంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఆటోలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. మండల పరిధిలోని మోడల్‌స్కూల్, కళాశాలలో సుమారు 600పైగా విద్యార్థులు చదువుతున్నారు. తుంగతుర్తి, పసునూర్, పస్తాల, నాగారం, గుమ్మడవెల్లి, వెంపటి, రెడ్డిగూడెం, వెలుగుపల్లి, అన్నారం, కొత్తగూడెం తదితర గ్రామాల నుంచి విద్యార్థులు అధిక సంఖ్యలో విద్యను అభ్యసించడానికి వెళ్తుంటారు. వీరు ఉదయం, సాయంత్రం వేళల్లో వచ్చే ఉప్పల్ (వయా గుమ్మడవెల్లి), సికింద్రాబాద్ (వయా గోరెంట్ల) బస్సులలో వెళ్తుంటారు. కానీ బస్సులు లేకపోవడంతో విద్యార్థులు ప్రతిరోజూ ఇబ్బందులు పడుతున్నారు. అలాగే తుంగతుర్తి నుంచి తిరుమలగిరికి వెళ్లే కళాశాలల విద్యార్థులు సైతం బస్సులు లేక ఆటోలు, ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది.



పాఠశాలకు ఆటోలో వెళ్తున్న విద్యార్థులు

విద్యార్థులకు తప్పని ఆర్థిక భారం..

తుంగతుర్తి నుంచి హైదరాబాద్‌కు, హైదరాబాద్ నుంచి తుంగతుర్తి వెళ్లే గోరెంట్ల, గుమ్మడవెల్లి బస్సులు గత రోజుల నుంచి రావడం లేదు. ఈ బస్సులను జాతరకు కేటాయించారు. దీంతో మరో వారం రోజుల పాటు కూడా బస్సులు వచ్చే పరిస్థితి లేదు. ఈ పరిస్థితుల్లో ఆయా గ్రామాల్లోకి విద్యార్థులకు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లడం ఇబ్బంది అవుతోంది. ఆటోల్లో కిక్కిరిసి ప్రయాణించాల్సి వస్తోంది. తుంగతుర్తి నుంచి పసునూర్‌లో ఉన్న మోడల్‌స్కూల్‌కు 5కిలోమీటర్ల దూరం ఆటోలో వెళ్తే పోవడానికి రూ.20, రావడానికి రూ.20 మొత్తం రూ.40 ఖర్చుచేయాల్సి వస్తుంది. ఇంకా దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు రాకపోకలకు రోజు రూ.100కు పైగా ఖర్చు చేయాల్సిందే. దీంతో విద్యార్థులపై ఆర్థిక భారం తప్పడం లేదు. ఆటోలు సమయానికి ఉండకపోవడంతో పాఠశాలలకు వెళ్లడం ఆలస్యమవుతుండడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రెండు బస్సుల్లో కనీసం ఒక్క బస్సునైనా తుంగతుర్తి- హైదరాబాద్ రూట్‌లో నడిపించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

సమయానికి పాఠశాలకు చేరుకోలేక పోతున్నాం



ఉదయం, సాయంత్రం వచ్చే గోరెంట్ల, గుమ్మడవెల్లి బస్సులు బంద్ కావడంతో పాఠశాలలకు సమయానికి వెళ్లలేకపోతున్నాం. తప్పని పరిస్థితుల్లో రోజూ రూ.40 వెచ్చించి ఆటోలలో వెళ్తున్నాం. అధికారులు స్పందించి ఈ రూట్‌లో బస్సులు నడిపించి.. మా ఇబ్బందులు తీర్చాలి.

- ఎస్‌కే.అస్లాతబసుం, మోడల్‌స్కూల్

అయోధ్యకు తరలిన రామ భక్తులు



బస్సును ప్రారంభిస్తున్న సంకినేని, తదితరులు

దురాజ్‌పల్లి : అయోధ్య శ్రీరామచంద్రుడిని దర్శించుకునేందుకు బీజేపీ నాయకులు, భక్తులు మంగళవారం సూర్యాపేట నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. సూర్యాపేట నియోజకవర్గం నుంచి అయోధ్య వెళ్తున్న రామ భక్తుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సును మంగళవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అయోధ్య రామ మందిరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంలో నిర్మాణం కావడం చాలా గొప్ప విషయమన్నారు. అయోధ్య వెళ్తున్న రామ భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, రాష్ట్ర నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, చల్లా శ్రీలత రెడ్డి, కడియం రామచంద్రయ్య, అసెంబ్లీ కన్వీనర్లు కర్నాటి కిషన్, కాపా రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లమల్ల నరసింహ, జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వృత్తి విద్యా కోర్సు చేస్తే బంగారు భవిష్యత్తు



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

సూర్యాపేటటౌన్ : వృత్తి విద్యా కోర్సు చేసిన విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జానపాటి కృష్ణయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటసాయి ఒకేషనల్ జూనియర్ కళాశాల 5వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇష్టంతో కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని తెలిపారు. ఈ ఒకేషనల్ విద్య వల్ల స్వతహాగా జీవనోపాధి, ప్రభుత్వ, ప్రైవేట్ పరమైన ఉద్యోగాలు త్వరగా పొందొచ్చని చెప్పారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కారింగుల విజయలక్ష్మి, కరస్పాండెంట్ కారింగుల బాలగౌడ్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఎజెండా



తుంగతుర్తిలో మాట్లాడుతున్న విరాహత్ అలీ

తుంగతుర్తి : జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే-ఐజేయూ యూనియన్ అవిశ్రాంత కృషి చేస్తూ, జర్నలిస్టుల హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం నిర్వహిస్తోందని టీయూడబ్ల్యూజే-ఐజేయూ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్లో టీయూడబ్ల్యూజే-ఐజేయూ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శంకరమంచి రవీందర్ శర్మ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా తృతీయ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టుల హక్కుల కోసం ప్రభుత్వంతో పోరాటం చేసి హక్కులను సాధించుకున్న ఘనత ఒక్క టీయూడబ్ల్యూజే-ఐజేయూకు మాత్ర మే దక్కిందన్నారు. జర్నలిస్టులు ముఖ్యంగా ఇళ్ల స్థలాలు, ఇళ్లు కోరుకుంటున్నారని.. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, సమాచార శాఖ మంత్రిని కలిసి జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావించినట్లు తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగంధర్‌రావు మాట్లాడారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు కొంజేటి సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చలసాని సత్యనారాయణ, నేషనల్ కౌన్సిల్ మెంబర్ మిక్కిలినేని శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బంటు కృష్ణ, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అప్పిరెడ్డి, గోపాలకృష్ణ, మల్లికార్జున్, మల్లారెడ్డి, రాంరెడ్డి, కందుకూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



తుంగతుర్తి : వెంపటిలో స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు



అర్వపల్లి : తిమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో..

తుంగతుర్తి : మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా వివిధ వేషధారణల్లో అలరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనర్సమ్మ మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశ నుంచి ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భీవనపల్లి శ్రీనివాస్, పాలకుర్తి ఎల్లయ్య, జ్యోతి, రవీందర్, ఆంజనేయులు, రమాదేవి, మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా వివిధ వేషధారణల్లో అలరించారు. ఎంఈఓగా జీడి మనస్విని, సర్పంచ్‌గా కిరణ్, హెచ్‌ఎంగా యోగిత వ్యవహరించారు. ప్రతిభ చూపిన వారికి ఎంఈఓ బి. బాలునాయక్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వి. రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు బి. శ్రీనివాస్, వి. సైదులు, సీహెచ్. నాగరాజు, ఎస్. విజిత, వి. అనిత, ఎస్. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయోజనం చేకూర్చే పనులు చేపట్టాలి



మాట్లాడుతున్న మధుసూదన్‌రాజు

ఆత్మకూర్(ఎస్) : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రైతులకు ప్రయోజనం చేకూర్చే పనులను ఎంపిక చేసుకోవాలని, పనుల్లో పారదర్శకత ఉండాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జి.మధుసూదన్ రాజు అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఓపెన్ ఫోరంలో ఆయన మాట్లాడారు. మండలంలో పనిచేసిన కూలీలకు వేతనాలు అందలేదని గుర్తించగా.. ఆధార్ బేస్‌డ్‌గా వారికి కూలీ డబ్బులు అందించాలని ఆదేశించారు. సోషల్ ఆడిట్‌లో ప్రధానంగా మస్టర్ పేమెంట్ పొరపాట్లు, ప్లాంటేషన్ కొలతల్లో తేడాలు గుర్తించగా.. రూ.1,43,870 రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంబుడ్స్‌మెన్ డి. లచ్చిరామ్ నాయక్, విజిలెన్స్ అధికారి ఆషారాణి, ఎంపీడీఓ మహమ్మద్ హసీం, ఎస్ఆర్పీ రమేష్, ఏపీఓ ఈశ్వర్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



తుంగతుర్తిలో బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తుంగతుర్తి : మండల కేంద్రానికి చెందిన రామడుగు లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు దొనకొండ రమేష్ పంపించిన 1క్వింటా బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, కటకం వెంకటేశ్వర్లు, బత్తుల జలేందర్, అక్కినపల్లి రాములు, రమేష్, రంజిత్, నాగయ్య, వెంకన్న పాల్గొన్నారు.

నూతనకల్ : మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన చౌగాని పుల్లమ్మ ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ రైతు విభాగం మండల అధ్యక్షుడు పన్నాల సైదిరెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.5వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చౌగాని యాదగిరి పాల్గొన్నారు.

తిరుమలగిరి తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ



ఎల్. సుధ

తిరుమలగిరి: తిరుమలగిరి నూతన తహసీల్దార్‌గా ఎల్. సుధ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె మేడ్చల్ జిల్లా అల్వాల్ తహసీల్దార్‌గా పని చేస్తూ బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన రమణారెడ్డి తుంగతుర్తి తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

అర్వపల్లి : గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మంజూరు చేసిన రూ. 10లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో అర్వపల్లి దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, శిగ నసీర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు బొల్లం లింగరాజు, నల్లగుంట్ల శ్రీనివాస్, డాక్టర్ రాజేష్, లింగంపల్లి విజయ్, లొడంగి లింగరాజు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



కాసర్లపహాడ్‌లో సీసీరోడ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్య

క్రైస్తవుల నిరసన ర్యాలీ

నడిగూడెం : చేవెళ్ల నియోజకవర్గంలోని జవ్వాడ గ్రామంలో క్రైస్తవులపై దుండగులు చేసిన దాడికి నిరసనగా మంగళవారం మండల పాస్టర్స్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. క్రైస్తవులపై దాడి చేసిన దుండగులను శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ల సంఘం మండల అధ్యక్షుడు కాసాని యేసురత్నం, జాన్‌వెస్లీ, రాజు, తిమోతి, మనోజ్, జాన్, మార్కు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ మహాసభల కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : ఈ నెల 22న జిల్లా కేంద్రంలోనీ పబ్లిక్ క్లబ్‌లో జరిగే ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా నాయకులు ఎస్కే వాజిద్ కోరారు. మంగళవారం మహాసభల కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై కార్మికులందరూ ఐక్య పోరాటాలు చేయాలని అన్నారు. కార్మికులు జిల్లా మహాసభకు హాజరై ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు వీరబోయిన రమేష్, సుభాని, రమేష్, చంద్రయ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



ఆత్మకూర్(ఎస్) : మాట్లాడుతున్న ఎంఈఓ



చివ్వెంల : మాట్లాడుతున్న జగదీశ్వర్ రెడ్డి

ఆత్మకూర్(ఎస్) : మండలంలో త్వరలో జరగబోవు 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా నిర్వహించాలని మండల విద్యాధికారి పి. ధారాసింగ్ అన్నారు. పరీక్షల నిర్వహణపై మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీరాజ్, రెవెన్యూ, పోలీస్ డిపార్ట్‌మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు కావలసిన అన్ని వసతులు ఏర్పాటు చేయడానికి ఆయా శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహ్మద్ హసీం, ఏఎస్ఐ దస్తగిరి, రెవెన్యూ కార్యాలయ సూపరింటెండెంట్ ఇంద్ర కుమార్, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ దయాకర్ రెడ్డి, ప్రసాద్, స్వామి, మోడల్ స్కూల్ ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

చివ్వెంల : మండల వ్యాప్తంగా ఇంటర్, టెస్ట్ పరీక్షల నిర్వహణ, పల్స్ పోలియో కార్యక్రమాలపై అధికారులు శ్రద్ధ వహించాలని మండల స్పెషల్ అధికారి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్ కుమార్, ఎంఈఓ గోపాల్‌రావు, ఆయుష్ వైద్యాధికారి విజయ సారథి, ఎంపీఓ గోసి, సీహెచ్ఓ యాదగిరి, హెచ్‌ఎం కళారాణి, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లిలో అధ్యయనోత్సవాలు ప్రారంభం

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి అధ్యయనోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తొళ్లక్కం, ద్రవిడవేదపఠనం నిర్వహించారు. పల్లకిలో ఆళ్వారులు, దేవరాజ వాహనంపై నర్సింహస్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ఉంచి ఆలయంలో నాలుగు మాఢ వీధులలో మూడుసార్లు ప్రదక్షిణలు చేశారు. అధ్యాపకులచే ద్రవిడప్రభంద పారాయణం జరిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, స్థానాచార్యులు జియర్ వెంకటనర్సింహాచార్యులు, తులసి భరతాచార్యులు, కుంతిపురం వరదాచార్యులు, ధర్మకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లిలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు

బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

అర్వపల్లి : అర్వపల్లిలో మార్చి 8 వరకు జరిగే శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం దేవాలయ ఆవరణలో ఉత్సవ కమిటీ సభ్యులు పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి మాట్లాడారు. 15 రోజుల పాటు ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ పి. శ్రీనివాస్‌రెడ్డి, మోరపాక సత్యం, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, బైరబోయిన సైదులు, శిగ నసీర్‌గౌడ్, మహరాజు, అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, ధర్మకర్త సోమయ్య, అమీనుద్దీన్, బుచ్చిబాబు, ఈద కోటిప్రసాద్, చెన్నా రమేష్ పాల్గొన్నారు.

మాజీ ప్రజాప్రతినిధులకు సన్మానం



మాజీ ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు

అర్వపల్లి : నాణ్యతండా మాజీ ఉపసర్పంచ్ గుగులోతు రెడ్యానాయక్, లచ్చిరాంతండా ఎస్ఎంసీ మాజీ చైర్మన్ రమేష్‌లకు మంగళవారం పాఠశాలలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. రాబోయే రోజుల్లో వారు రాజకీయంగా మరింత ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొలిమెట్టు కార్యక్రమ మండల నోడల్ అధికారి డి. యల్లయ్య, హెచ్‌ఎంలు ఎలుక కృష్ణారెడ్డి, వీరస్వామి, రాచకొండ ప్రభాకర్, ఉపాధ్యాయులు, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనాలతో స్నేహపూర్వక వాతావరణం



మాట్లాడుతున్న కళాశాల చైర్మన్ నాగిరెడ్డి

కోదాడఅర్బన్ : ఆత్మీయ సమ్మేళనాలతో విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని ఎంఎస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఎంఎస్ కళాశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, కళాశాల సీఈఓ ఎస్ఎస్‌రావులు సరస్వతి విగ్రహానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాగా, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తోట రంగారావు, అధ్యాపకులు గంగాధర్, వీరస్వామి, సునీత, మమత, నాగార్జున, పాషా, శ్రీనివాస్ విజయభాస్కర్ పాల్గొన్నారు.

ఆలయ నూతన కమిటీ ఎన్నిక



ఆలయ నూతన కార్యవర్గం

పెన్‌పహాడ్ : నాగులపహాడ్‌లోని శ్రీ త్రికుటేశ్వర ఆలయ నూతన కమిటీని మంగళవారం దేవాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా సంకరమద్ది సుధీర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా సంకరమద్ది దామోదర్‌రెడ్డి, సంకరమద్ది నిరంజన్‌రెడ్డి, రేఖ ఇంద్రయ్య, సంకరమద్ది శ్రవణ్‌రెడ్డి, గౌరవ సలహాదారులుగా కొండా జానకిరాములుగౌడ్, నారాయణ కృష్ణారెడ్డి, రాయిలి శ్రీను, ఉపాధ్యక్షులుగా ఒగ్గు దేవయ్య, సంకరమద్ది పుల్లారెడ్డి, పోగుల జానయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి గా ఏపూరి నగేష్, కోశాధికారిగా ఎద్దుల రామిరెడ్డి, సహాయ కార్యదర్శులుగా నంద్యాల హరీష్‌రెడ్డి, కుర్రి శ్రీను, కందుకూరి నరేష్, మీసాల నాగయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి మాట్లాడారు. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే జాతరను విజయవంతం చేసేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు సహకరించాలని కోరారు.

విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దు

మోతె : విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికావద్దని మోతె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాజియ అన్నారు. మంగళవారం మోతె మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో విద్యార్థులకు మానసిక ఉల్లాసం, ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది కమల, సుచరిత, శ్రీదేవి, పలువురు టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

కుల గణన తీర్మాన ఆమోదంపై హర్షం

నడిగూడెం : కులగణన తీర్మానానికి అసెంబ్లీలో ఆమోదం తెలపడంపై బీసీ మహిళా విభాగం కోదాడ నియోజకవర్గ అధ్యక్షురాలు మండవ నాగమణి మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కుల గణన చేపట్టాలని గతంలో బీసీ సంక్షేమ మహిళా విభాగం తరఫున నిరసనలు నిర్వహించామని, గత ప్రభుత్వానికి వినతపత్రాలు ఇచ్చామని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కుల గణన చేపట్టాలని నిర్ణయించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.